# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక 30
29-7-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


## ముద్రగడ కొత్త పార్టీ?

### అక్కినేని ఆశీర్వాదం, కృష్ణంరాజు సహకారంతో

రాష్ట్రంలో మరొక ప్రాంతీయ పార్టీ స్థాపనకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో తెలుగుదేశం పార్టీకి సింహస్వప్నంగా తయారైన కాపునాయకుడు శ్రీ ముద్రగడ పద్మనాభం పలుకుబడిని, పేరుప్రతిష్ఠలను ఆధారంగా చేసుకొని ఎన్టీ రామారావుకు రాజకీయ సవాల్ విసరడానికి కొందరు రాజకీయ, రాజకీయేతర ముఖ్యులు చేస్తున్న ప్రయత్నం, మరొక కొత్త ప్రాంతీయపార్టీగా రూపుదాల్చవచ్చునని తెలుస్తున్నది.

విజయవాడ కాపునాడుకు ఐదు లక్షలకు మించిన జనం రావడంతో పలువురు ఎన్టీ రామారావు వ్యతిరేకులు ముద్రగడ పద్మనాభానికి చేరువౌతున్నారు. ఈ జన సందోహం, తెలుగుదేశం పార్టీపట్ల ప్రజలలో పెల్లుబుకుతున్న అసహనానికి నిదర్శనమని వారి భావన. అయితే ఈ పరిణామన్ని రాజకీయంగా తమకు ప్రయోజనకరంగా మల్చుకోవడానికి కాంగ్రెస్‌పార్టీ తటపటాయిస్తున్నది. పద్మనాభం ఒకకులం నాయకుడుగా గుర్తింపబడడం, ఆయన ప్రకటనలు రాష్ట్రంలోని మరొక ప్రధాన కులానికి వ్యతిరేకం కావడం అందుకు కారణం. అన్ని కులాల, అన్ని వర్గాల ప్రజల అదరాభిమానాలు కల్గిన కాంగ్రెస్ పార్టీ ఒక కులానికి చేరువ కావడం ఆత్మహత్యా సదృశం అవుతుందని నాయకులు భయపడుతున్నారు. అదీగాక కృష్ణ, గోదావరి జిల్లాలలో కాంగ్రెస్‌పార్టీ కోసం తమ వ్యాపారాలను, బంధుమిత్రులను కూడా వదిలి, తెలుగుదేశంతో ఢీ కొంటున్న మాగంటి రవీంద్రనాథచౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావువంటివారు ఎన్. టి. ఆర్. స్వకులస్తులే!

ఈ పరిస్థితులలో పద్మనాభం పలుకుబడి క్షీణించకముందే, ప్రజలలో ఆయన సృష్టించిన సంచలనం సద్దుమణిగి పోకముందే దాన్నొక రాజకీయ ఉద్యమంగా తీర్చిదిద్దడానికి కొందరు సినీనటులు ప్రయత్నిస్తున్నట్లువినికిడి. కాపుకులస్తులకే ఈ ఉద్యమం పరిమితం కాకుండా, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులవారందరినీ ఒకవేదికపైకి తేవాలని వీరి ఆలోచన. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బి సి లకు రిజర్వేషన్లు ప్రకటించి, ఉపసంహరించిన నాటినుంచి ఈ వర్గాలలో కొంత అసంతృప్తి రగులుకొంటున్నది. అయితే విస్తృతమైన రాజకీయ కారణాలవల్ల ఏ పార్టీకూడా ఆ సమస్యను పెంచి, పెద్దది చేయలేకపోయింది. ఇప్పుడు ఒక కులం నాయకత్వానికైనా సిద్ధపడిన ముద్రగడ పద్మనాభాన్ని ముందుకునెడితే, వెనుకబడిన తరగతుల వారందరినీ సమీకరించే అవకాశం లభిస్తుందని వీరి ఆలోచన.

అలహాబాద్‌లో ఖుస్మీరాం సాగించిన ఉద్యమం వీరిని ఆకర్షిస్తున్నది. రెండు కోటెల మధ్య తేగలాగా, అలహాబాద్ ఉపఎన్నికలో తలదూర్చిన ఖుస్మీరాం, హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల వారిని విశేషంగా ఆకర్షించి 18 వేల ఓట్లను సాధించాడు. ఇక్కడకూడా అదే ప్రకారం వెనుకబడిన తరగతులవారి సమీకరణ తలపెడితే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశానికి పెద్ద రాజకీయ సవాల్ విసరగలమని వీరు భావిస్తున్నారు.

### హైదరాబాదు వృత్తాంతం

ఈ ప్రయత్నాలవెనుక సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరు ప్రముఖంగా విన్పిస్తున్నది. నాగేశ్వరరావుకు వున్న ఒకేఒక రాజకీయలక్ష్యం ఎన్టీ రామారావును గద్దె దింపడమే. శ్రీనివాసులురెడ్డి మంత్రివర్గంనుంచి బయటకురాగానే ఆయనకు లక్షలలో ధన సహాయం చేయడమే కాక, తన స్టూడియో రోడునుకూడా ఇచ్చి, ఎన్టీఆర్ పట్ల తన వ్యతిరేకతను బహిరంగ పరిచాడు. అయితే శ్రీనివాసులురెడ్డి ధోరణి ఆయనను నిరుత్సాహ పరచింది.

ఉదయం దినపత్రిక ప్రధాన సంపాదకుడు శ్రీ దాసరి నారాయణరావు ఆశీర్వాదం కూడా ముద్రగడ పద్మనాభానికి లభించిందని చెప్తున్నారు. మరొక సినీ నటుడు కృష్ణంరాజును ముగ్గులోకి దింపడానికి అక్కినేని, దాసరి కలిసి ప్రయత్నిస్తున్నారట. కృష్ణంరాజు ఇంతకాలం రాజకీయాలకు దూరంగా వుండేవాడు. తెలుగు సినిమా నటులందరిలో ఎన్టీ రామారావుకు సరిపోల్చదగిన పర్సనాలిటీ, ఉపన్యాస కళ వుండేది కృష్ణంరాజు ఒక్కడికే! అక్కినేని, కృష్ణ వంటివారికి అభిమానులున్నా, ప్రజలను తమ మాటలతో ఉర్రూతలూగించగల్గిన ఉపన్యాస కళలో వారు నిష్ణాతులుకారు.

ముద్రగడ నాయకత్వంలో కొత్త


—కొరవ 7 వ పేజీలో


## దూరప్రాంతాలలోని నెల్లూరీయులకు పసందైన వార్త

దేశవిదేశాలలోని నెల్లూరీయులకు తమ స్వంతవూరు 'నెల్లూర్లో' మంచి ఇల్లు, చోటు కావాలనే కోరిక వుంటుంది. మా కంపెనీచే ప్రమోట్ చేయబడిన నెల్లూరు టౌన్, పరిసర ప్రాంతాలలోని తల్పగిరి కాలనీ, సప్తగిరి కాలనీ, వేదగిరి కాలనీలలో మీకు చక్కని ఇల్లు, ఇళ్ళస్థలం పొందేందుకు మా వద్దకు రానవసరం లేకుండానే, మీ సౌకర్యం కొరకు మేమే ఈ క్రింద తెలుపబడిన కార్యక్రమం ప్రకారం మీ ముందుకు వస్తున్నాము. మమ్మల్ని కలుసుకోండి। మీరున్న చోటనేవుండి, నెల్లూరులో ఇల్లు కొనాలనే మీకోరిక తీర్చుకోండి ।

1-9-88 నుండి ప్లాటురేటు పెంచబడును

| | | |
|---|---|---|
| 1. తిరుపతి | విష్ణుప్రియ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ.పి.యస్. ఆర్.టి సి. బస్టాండు ఎదురుగా | 30-07-88<br>31-07-88 |
| 2. మద్రాసు | హోటల్ శ్రీలేఖ ప్రైవేట్ లిమిటెడ్ దేవి పారడైస్ వద్ద మౌంట్‌రోడ్ | 06-08-88<br>07-08-88<br>08-08-88 |
| 3. బెంగుళూరు | హోటల్ మోతీమహల్, గాంధినగర్ | 13-08-88<br>14-08-88<br>15-08-88 |
| 4. హైద్రాబాద్ | హోటల్ సరోవర్, సెక్రెటేరియట్ రోడ్ | 17-08-88<br>18-08-88<br>19-08-88 |
| 5. విజయవాడ | హోటల్ కాంధారి, లబ్బీపేట | 20-08-88<br>21-08-88 |
| 6. విశాఖపట్నం | డాల్ఫిన్ హోటల్ దాబా గార్డెన్స్ | 03-09-88<br>04-09-88<br>05-09-88<br>06-09-88 |



ఫోన్ : 6729

ప్రమోటర్స్ :

జె.ఎల్. నారాయణ & న్యూ కంపెనీ

14/291 ఊర్వశి కాంప్లెక్స్
కాపువీధి, నెల్లూరు-524 001

# కాయగూరల పెంపకానికి పేడ ఎరువే శ్రేష్ఠమైనది!




మనదేశ వ్యవసాయంలో ఈనాడు ఎక్కువగా ఉపయోగిస్తున్న రసాయనిక ఎరువులు పెరిగిపోతున్న విష పదార్థాల వినియోగంతో మనకు తెలియదు. అధికోత్పత్తి కోసం రైతులు పెద్ద ఎత్తున వాడుతున్న ఎరువులు, క్రిమిసంహారక మందులు, మనకు తెలియకుండానే మన ఆహారాలను విషపూరితం చేస్తున్నాయి. మార్కెట్లో దొరికే కాయగూరలు, పండ్లు, కొత్తకొత్తగా మన శరీరంలోకి విషపదార్థాలు చేరుస్తున్నాయి. ఎంత కడిగినా, తొక్క తీసినా ఈ ప్రభావం పోవటం లేదంటే గాఢంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు వీటిలో ఇంకిపోవటమే అందుకు కారణం.

ఈ ప్రమాదాన్ని నివారించడానికి పాశ్చాత్య దేశాలలోనేకాక, ఫిలిప్పీన్స్ వంటి ఆసియాదేశాల్లోకూడా కాయగూరల తోటల్లో పేడ ఎరువు, కంపోస్టు ఎరువులను అధికంగా వాడుతున్నారు. ఆయా ప్రభుత్వాలు తోటల సేద్యంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని బాగా నిరుత్సాహ పరుస్తున్నాయి.

పేడ ఎరువు వాడకం కేవలం కూరలలో విషపదార్థాలు తొలగించడంలోనేకాక, నేలను సారవంతంచేయడంలోకూడా బాగా ఉపయోగపడుతుంది. పశువు పేడగా, సులభంగా దొరికే కోడి పెంట, పేడ వంటి వాటిలో రసాయనిక ఎరువులలో వుండే లవణాలన్నీ ... గా వుంటాయి. కోడిపెంటలో 6 శాతం నైట్రోజన్, 8 శాతం ఫాస్ఫరస్, 1.6 శాతం పొటాషియం వుంటాయి. పశువుల పేడలో ఈ నిష్పత్తి వరుసగా 2.41 : 1.6 : 3.0 శాతం. పందిపెంట కూడా ఇటువంటిదే. కలుపుమొక్కలు, ఆకులు వంటి వాటిని కుళ్ళబెట్టి వాడుకున్నా మంచి ఫలితం వస్తుంది. గడ్డిచెత్త సైతం ఎరువే!

నేలను బాగా దున్ని, కంపోస్టు ఎరువును సమంగా, నెయ్యంతా పడుచుకునేట్లుచల్లి, ఆ తర్వాత స్వల్పంగా దున్నితే ఎరువు నేలలోపలి పొరలోచేరి మంచి ఫలితాం

—కొరవ 11 వ పేజీలో

# అలవికాకుండాపోతున్న ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఎన్ని ప్రాణాలు బలికావాలి?

నెల్లూరుటౌను క్రమంగా ఒక ట్రాఫిక్ పద్మవ్యూహంగా తయారౌతున్నది. 'అభిమన్యులు', అర్జునులు' తప్ప అన్యులెవరూ ఛేదించలేనంత చిక్కుముడిలాగా తయారౌతున్నది. వీరఘట్టమునుంచి, ట్రంకురోడ్డు వరకు అది ఉదయంకాని రాత్రి పదిదాక ... కారో, స్కూటరో తోలుకొనిపోతే, బ్లడ్ ప్రెషర్ పెరిగిపోతున్నది. టెన్షన్‌తో నరాలు చిట్లిపోతాయేమోనన్నంత భయం కల్గుతున్నది.

రోడ్లకి ఇళ్లు ఒత్తేస్తున్నా చూసి చూడనట్టున్న మునిసిపాలిటీ అలసత్వం; కాలవలమీద వంతెనలు ... శిథిలమై, ఇరుకై, ప్రాణాంతకంగా పరిణమిస్తున్నా పట్టించుకోని పి డబ్ల్యు డి నిర్లక్ష్యం; నేషనల్ హైవే ట్రాఫిక్ అంతా టౌనులో పోతున్నా బైపాస్‌రోడ్డు సంగతి తమకు సంబంధించని విషయమే అన్నంత నిర్లిప్తంగా వుండిపోతున్న రోడ్లు, భవనాలు, హైవేస్‌శాఖల అలసత్వం; చెడిపోయిన ట్రాఫిక్ సిగ్నల్సును రిపేరుచేయించే గతిలేక, చేతితో ట్రాఫిక్ కంట్రోలు చేస్తున్నట్లు నటించడం తప్ప ఏమీ చేయలేని పోలీసు శాఖ నిస్సహాయత; ... టౌను ... గా తయా

## సింహపురి

రౌతున్నా, పౌర జీవనం దుర్భరంగా వుంటున్నా కార్లు, స్కూటర్లతో ఓట్లు రానూరావు, పోనూపోవనే ధీమాతో నిబ్బరంగా వుండిపోతున్న ప్రజాప్రతినిధులు ...వీరందరూ కలిసి నెల్లూరు టౌను భ్రష్టు పట్టిస్తున్నారు!

నెల్లూరు రోడ్లలో ప్రతినిత్యం తిరిగే ద్విచక్ర, త్రిచక్ర, చతుశ్చక్ర వాహనాల సంఖ్యపై ఎవరూ సర్వే చేసినట్లులేదు కాని, బస్తీమాత్రం హైదరాబాదు తర్వాత నెల్లూరే వాహనాల విషయంలో ప్రథమ టౌను అవుతుందా అన్న సందేహం కల్గుతుంది. వేదాయపాళెం నుంచి గాంధీ బొమ్మ వరకు వున్న ట్రంకురోడ్డులో ఏ సమయంలోనైనా, ఏ ప్రదేశంలోనైనా నిలబడి చూడండి. వాహనాలు ఒక ప్రవాహంవలె కదలిపోతుంటాయి. అది అంతం లేనట్లు కన్పిస్తాయి. ఒక్కక్షణం కూడా విరామం కన్పించదు. వీటికితోడు లారీలు. రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజాము వరకు నిముషానికి పది పన్నెండు లారీలు, ఒకదానివెంబడి మరొకటి గూడ్సు బండి లాగా వెళుతుంటాయి. పైగా వాటిది గుండెలదిరే వేగం; చెవులు చిల్లులుపడే శబ్దం. ఆ సమయంలో రోడ్లో నిలబడాలంటేనే భయమేస్తుంది. పగలు టౌన్‌లో ట్రాఫిక్ చీకాకులన్నింటికీ రిక్షాలు, స్కూటర్లే కారణంగా కన్పిస్తున్నాయి. రిక్షాల పెరుగుదలను వర్ణించలేము. పది, పదిహేనేళ్ళ పిల్లకాయలుకూడా రిక్షాలు తొక్కుతున్నారు. వారి దురుసుతనానికి హద్దే వుండదు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్న స్పృహే వుండదు. రోడ్లో పోతూ వుంటారు. హఠాత్తుగా ప్రక్కకో, కొన్ని సార్లు వెనక్కో త్రిప్పేస్తారు. వాటివెనుక వచ్చే వాహనాలు ఆ కాసేపు గందరగోళం పడిపోతాయి.

స్కూటర్ల విషయమూ అంతే. ముందు చక్రం దూరేసందు దొరికితేచాలు, యాక్సిలేటర్ రైజ్‌చేసి దూసిపోతుంటారు. అలి స్పీడు, ఆ విన్యాసాలు ప్రాణాంతకంగా కన్పిస్తుంటాయి.

అసలు నెల్లూరురోడ్ల విషయంలో అన్నిశాఖలు ప్రదర్శిస్తున్న దారుణ

—కొరవ 8 వ పేజీలో


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి



అన్నిరకాల మందులు, వెటిరినరి, ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును. విచ్చేయండి!

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు

# అభిమానులు పొగడ్తలతో తారలను చెడగొడుతున్నారు!

(మద్రాసు సినిమా వార్తలు)

ఇటీవల అక్కినేని నాగార్జున "ఆఖరి పోరాటం" శతదినోత్సవంలో అక్కినేని అభిప్రాయం పలువుర్ని సభికుల కరతాళ ధ్వనులందుకుంది. "నేను వందరోజుల చిత్రాల ఫంక్షన్లలో పాల్గొని మాట్లాడ్డం మైగా అయింది. నాకు సినిమాలో నటించడం తెలుసుగాని, నిజజీవితంలో నటించలేను. సభల్లో అబద్ధాలు చెప్పలేను. మా తరంలో అభిమానులు గ్యాస్ కొట్టేవారు కాదు. అందుకే, మేం దెబ్బతినిపోక, ఇచ్చిన పాత్రను చక్కగా నిర్వహిస్తూ ఇంతవరకు సాగుతున్నాం. ఇప్పటి అభిమానులు మరింత గ్యాస్‌కొట్టి తారలను చెడగొడుతున్నారు. ఈ చిత్రంలో 'అమ్రేష్‌పురి' కేరక్టర్‌ను చక్కగా మలిచారు. పళ్ళిలు మూర్ఖులు, తెలివితక్కువవారు అనుకునే పాత్ర ఇది. శ్రీరంగనీతులు చెప్తూ, మోసాలు చేస్తూ, రాష్ట్రాధినేత కాదు; దేశాధినేత కాదు; ప్రపంచాధినేత కావాలనుకునే కేరక్టర్ అది. ఈరోజున జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను ఈ పాత్రలో మరింత ఎక్కువగా చూపించవలసింది. శ్రీదేవి నాతో నటించేటప్పుడు ఎత్తు చెప్పులు తీసేసి నృత్యం చేసేది. ఇప్పుడు మా నాగార్జునతో హైహీల్సుతోనే నటించింది. చాటసారి, విప్రనారాయణలాంటి పాత్రలు ధరించి మా నాగార్జున నిజమైన యాక్టర్ అయినరోజున నాకన్నా ఎక్కువగా గర్వించేవారెవరూ ఉండరు" అన్నారు అక్కినేని నాగేశ్వరరావు.

### స్వర్ణకమలంలో డ్యాన్స్ తొలగింపు

విశ్వనాథ్ డైరెక్టు చేసే ప్రతిచిత్రంలోనూ సంగీత నృత్యాల సన్నివేశాలు ఒకేరీతిన వుంటున్నందున ప్రజలకు బోరు కొట్టేసిందని స్వయంగా తెలుసుకున్న నిర్మాత "స్వర్ణకమలం" చిత్రంలోని అమెరికా నర్తకి షరాన్‌లోవెన్ చేసిన నృత్యాన్ని ఇప్పుడు పూర్తిగా తొలగించేశాడు. ఏదైనా 'అతి' అయితే మింగుడు పడదని విశ్వనాథ్ ఇకనైనా గుర్తిస్తే మంచిది.

**అక్కినేని అభిప్రాయం**

స్వర్ణకమలంలో ఓ డ్యాన్స్ తీసేస్తే, బ్రహ్మపుత్రుడు చిత్రంలో హీరో హీరోయిన్ల డాన్స్ ఒకటి కొత్తగా చిత్రీకరించి చేర్చారట. అసలు ఆ టైటిల్ చాలామందికి అర్థంకావడంలేదట. అప్పటికీ ఆ టైటిల్ అర్థమేమిటో దాసరి నారాయణరావు తన సినిమా వారపత్రికద్వారా విపులంగా తెలియజేశాడుకూడాను. ఏదైనా ప్రేక్షకులనెత్తిన అదేపనిగా రుద్దడానికి ప్రయత్నిస్తే ఫలితం ఇంతే.

### రాజశేఖర్ చెంతనుంచే ఇంకెవర్నీ రానీయదట జీవిత

నటి జీవిత ఇటీవల చాలా ఆందోళనగా ప్రవర్తిస్తోందని నిర్మాతల ఆరోపణ. షూటింగ్ సమయాలలో ఆమె ప్రియుడు రాజశేఖర్ ఆమె చెంతవుంటే, ఆమెను ఇతర నటులెవ్వరూ ముట్టుకో కూడదట. ఒక చిత్రంలో ఆమె మరణించిన రామన అనే నటునిమీదపడి ఏడుస్తూ విలపించినట్లు నటించాలి. అందుకు ఆమె ఒప్పుకోలేదట. చివరికి ఒకడూపును పెట్టి, లాంగ్‌షాట్‌లో ఆ శోక సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఇటువంటి ఇబ్బందులు ఎన్నో నిర్మాతలకు కలుగజేస్తోందట. అందుచేత, ఇటువంటి జీవిత మళ్ళీ తమిళ చిత్రరంగానికి వెళ్ళిపోవలసి వస్తుందేమో?

### ఒకే కథతో రెండు సినిమాలు

ఝాన్సీరాణి, మన్మథ సామ్రాజ్యం చిత్ర కథలకు కొన్ని పోలికలున్నాయి. రెండు చిత్రాలలోనూ హీరో మోసంచేసి ఎందరో యువతులను పెళ్ళిళ్ళు చేసుకుంటుంటాడు. ఈ రెండు చిత్రాలకూ ఆధారం ఆమధ్య పేపర్‌లో వచ్చిన ఒక వార్త. ఈ రెండు చిత్రాల నిర్మాతలూ త్వరపడి విడుదల చేయబోతున్నారు. ఐతే ముందు ఏ చిత్రం విడుదలవుతుందో అదే డబ్బు చేసుకుంటుంది. రెండో చిత్రం అప

—తరువాయి 11 వ పేజీలో



"అశ్వత్థామ"—కృష్ణ, సత్యనారాయణ

## ఎం. ఎస్. రెడ్డి అంకుశం

సహజకవి మల్లెమాల సుందరరామిరెడ్డి సమర్పణలో ఆయనతనయుడు ఎం. శ్యాంప్రసాద్‌రెడ్డి నిర్మించే 4వ చిత్రానికి "అంకుశం" అనిపేరు పెట్టారు. ఆగస్టులో హైదరాబాద్‌లో షూటింగ్ పూర్తవుతుంది. ఈ చిత్రంలో రాజశేఖర్, జీవిత, రామిరెడ్డి, గోపి, బాబ్జీ, ఎ. జె. వి. ప్రసాద్, హైదరాబాద్‌లోని కళాకారులు నటించారు. మల్లెమాల రాసిన పాటలు అదనపు ఆకర్షణ. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కోడి రామకృష్ణ.

### భానుప్రియ సొంతచిత్రం

తెలుగుచిత్రాలతో తారాపథాన్ని అందుకున్న భానుప్రియ తమిళంలో "పూవిళి రాజా" అనే చిత్రాన్ని రూపొందిస్తోంది. ఈ చిత్రానికి ఆమె సోదరుడు ఎం. గోపి నిర్మాత. చెల్లెలు నిశాంతి నాయిక, శివాజీ గణేశన్ పుత్రుడు ప్రభు హీరో. ఇదే చిత్రాన్ని తెలుగులో పునర్నిర్మించే ఉద్దేశ్యం ఉందని గోపి చెప్పారు. వీరవల్లి లక్ష్మి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

### నిర్మాతగా మరో మేకప్‌మన్

విజయశాంతి మేకప్‌మన్ రత్నం నిర్మాత అయ్యాడు. రాధ మేకప్‌మన్ మనోహర్ కూడా కొత్తగా నిర్మాతల జాబితాలో చేరాడు. ఈయన నిర్మించే తమిళ చిత్రంలో భానుప్రియ చెల్లెలు నిశాంతి నాయిక. ఎందుకో రాధ నటించడానికి అంగీకరించలేదు. ★


దివ్యస్మృతి



నవమ వర్ధంతి 4-8-88 తేది

గడి నరసారెడ్డి

నవమ వర్ధంతి

నీ జ్ఞాపకాలను తలచుకొని, నీవులేని ఈ లోకం నుండి
నీ ఆత్మశాంతికై చిరకాలము జన్మరాహిత్యముగా నీవు
వైకుంఠ ధామంలో వుండవలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ.

గడి వెంకటసుబ్బారెడ్డి,
సీతారామమ్మ.
తల్లిదండ్రులు

మరియు

బంధుమిత్రులు - అన్నారెడ్డిపాళెం.

ఉన్నతమూ ఉదాత్తమూ అయిన వ్యక్తిత్వంతో
అకుంఠిత ప్రజా సేవాతత్పరతతో
పదిహేను సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా
అమలిన ప్రజాజీవితం గడిపి
అశేషప్రజల ఆదరాభిమానాలకు పాత్రుడై



## స్వర్గీయ డి. కామాక్షయ్యగారు

భౌతికంగా మనకు దూరమై 3-8-88 తేదికి
ఆరు సంవత్సరములు నిండుతూంది.
ఈ ఆరవ వర్ధంతి సందర్భంగా
వారి దివ్యస్మృతికి ఇదే మా

## శ్రద్ధాంజలి

—కుటుంబ సభ్యులు.

---

మా యింటిజ్యోతి, నిరంతరం మా హృదయాంతరాళాలలో
వెలిగే జ్యోతి మా అభివృద్ధికి కారకులు
అనురాగంతో మమ్ములను తన గుండెలలో దాచుకున్న
ప్రేమమయుడు,



మా తండ్రి

## మాగుంట రాఘవరెడ్డిగారి

## పదకొండవ వర్ధంతి

1-8-88 తేది సోమవారం నెల్లూరు రంగనాయకులపేట
కిరణ్ ఏ. సి. థియేటర్‌లో జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

—మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్
—సిద్దపరపు మధుసూదనరెడ్డి - (అల్లుడు)

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001